క్లుప్తంగా

కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడిగా నర్సింహారావు



చండ్రుగొండ : కాంగ్రెస్ పార్టీ అనుబంధ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడిగా చండ్రుగొండకు చెందిన కేశబోయిన నర్సింహారావును నియమిస్తూ ఆల్ ఇండియా సేవాదళ్ అధ్యక్షుడు లాల్‌జీ దేశాయ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. నర్సింహారావు గతంలో ఉమ్మడి జిల్లా ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడిగా, యూత్‌కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పనిచేశారు. నర్సింహారావు నియామకంపై పార్టీ నాయకులు కిసాన్‌సెల్ మండలాధ్యక్షుడు బొర్రా సురేష్, అంతటి రామకృష్ణ, ఎస్‌కె. వసీం, మనోహర్ హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థినులు



పోటీలకు ఎంపికైన విద్యార్థినులు

దమ్మపేట: మండల పరిధిలోని దుర్గం గొల్లగూడెం బాలికల ఆశ్రమ పాఠశాలకు చెందిన విద్యార్థినులు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. శుక్రవారం ఖమ్మంలోని సర్దార్ పటేల్ వల్లభాయ్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి స్కూల్ ఫెడరేషన్ గేమ్స్‌లో, వాలీబాల్ అండర్-17 విభాగంలో ఆశ్రమ పాఠశాలకు చెందిన పీ.కీర్తన, కె.జ్యోత్స్న, వీ.పూజ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ విజయలక్ష్మి తెలిపారు. ఈ మేరకు వారికి ప్రిన్సిపాల్, పాఠశాల సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈ నెల 25న మహబూబ్‌నగర్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు వీరు హాజరవుతారని తెలిపారు. విద్యార్థులకు అభినందనలు తెలిపిన వారిలో పీడీ వెంకటేశ్వర్లు, పీఈటీ నాగమణి, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

అశ్వారావుపేటరూరల్: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పలు గ్రామాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలను శుక్రవారం పోలీసులు పరిశీలించారు. మండలంలోని పలు గ్రామాల్లోగల పోలింగ్ కేంద్రాలను స్థానిక ఎస్సైలు పి.శ్రీకాంత్, శివరామకృష్ణ సందర్శించారు. ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉన్న రౌడీషీటర్లు, రాజకీయ పార్టీల గ్రామ నాయకుల వివరాలను సేకరించారు.

రేగాతోనే అభివృద్ధి సాధ్యం

అశ్వాపురం: పినపాక నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే రేగాతోనే సాధ్యమని మొండికుంట సర్పంచ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి అన్నారు. మండల పరిధిలోని మొండికుంట గ్రామంలో సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, ఉపసర్పంచ్ సుధీర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటికి బీఆర్ఎస్ కార్యక్రమం చేపట్టి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, పాటి మన్మథరెడ్డి, దేరంగుల శేఖర్, తాటిపాముల రమేష్, అంబటికర్ర శ్రీను, జంపాల ఉపేందర్, నూతలపాటి వెంకటేష్, తాళ్లూరి శ్రీను, దేరంగుల వెంకులు, రమేష్, దిలిప్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పది మంది బైండోవర్

చండ్రుగొండ : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పది మందిపై ఎస్సై మాచినేని రవి బైండోవర్ కేసు నమోదు చేసి తహసీల్దార్ సాదియాసుల్తాన ఎదుట శుక్రవారం హాజరుపరిచారు. వీరిని లక్ష రూపాయల వ్యక్తిగత పూచికత్తుపై తహసీల్దార్ వదిలిపెట్టారు.

కోడిపందాల స్థావరంపై దాడి

దుమ్ముగూడెం: మండలంలోని చినకమలాపురం గ్రామశివారులో జరుగుతున్న కోడి పందాల స్థావరంపై ఎస్సై గణేష్‌తోపాటు పోలీసులు శుక్రవారం దాడి చేశారు. ఈ దాడిలో ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకోగా, 8 ద్విచక్ర వాహనాలు, రూ.3,900 నగదు, రెండు కోడి పుంజులు స్వాధీనం చేసుకుని స్టేషన్‌కురాగా ఎస్సై కేశవరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మణుగూరు రూరల్ : వ్యాధుల బారిన పడకుండా ప్రజలు తమ పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చేసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శివకుమార్ సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గాంధీనగర్, బాపూజీ నగర్‌లలో వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి వైద్యపరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనూష, సీహెచ్ఓ వెంకటేశ్వర్లరావు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఏజెన్సీలో వడ్డీ దందా..

నూటికి రూ.8 నుంచి రూ.20 వరకు వడ్డీ..

- అమాయకుల అవసరాలే ఆసరాగా దోపిడీ
- సిండికేట్‌గా ఏర్పడి మరీ వసూళ్లు



చర్ల రూరల్: వడ్డీ, చక్రవడ్డీల పేరుతో చర్ల మండలంలోని పేద ప్రజల రక్తాన్ని బడా వడ్డీ వ్యాపారులు జలగల్లాగ పీల్చుతున్నారు. ఏజెన్సీ అమాయక ప్రజల ఆర్థిక అవసరాలే వారి పెట్టుబడిగా మార్చుకుని వ్యాపారం చేస్తున్నారు. సుమారు యాభై మందికి పైగా వడ్డీ వ్యాపారులు కోట్ల రూపాయలను వడ్డీకి ఇచ్చి నూటికి రూ.8 నుంచి రూ.20 వరకు ముక్కు పిండి వసూలు చేస్తున్నారంటే వీరి అక్రమ వడ్డీ వ్యాపారం ఏ మేర సాగుతోందో అర్థమవుతోంది. అంతే కాకుండా వడ్డీ వ్యాపారులు సిండికేటుగా ఏర్పడి మండలంలోని ప్రాంతాలను పంచుకుని వడ్డీ దందా సాగిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. చర్ల ఏరియా పూర్తి ఏజెన్సీ ప్రాంతం కావడంతో చాలామంది చిన్నచిన్న వ్యాపారాలపై ఆధారపడి జీవిస్తున్నారు. ఇలాంటి వారిని గుర్తించి, చెక్కులు, ప్రాంశరీ నోట్లు రాయించుకుని పెట్టుబడిగా డబ్బులు ఇచ్చి వారి వద్ద నుండి అధిక వడ్డీ గుంజుతున్నారు. అనుమతులు లేని అక్రమ వడ్డీ దందా చర్ల ఏజెన్సీలో మూడు పువ్వులు.. ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది.

నలిగిపోతున్న పేదలు

పేద ప్రజల అవసరాలను బట్టి అప్పులను ఇచ్చి వారం వారం డబ్బులను వసూలు చేసే క్రమంలో ఒక వారం డబ్బులు ఇవ్వలేని వారివద్ద నుండి బెదిరించి మరీ అదనపు వడ్డీని గుంజుతున్నట్లు తెలుస్తోంది. అంతే కాకుండా ఆంధ్రా వడ్డీ వ్యాపారులకు కొందరు స్థానికులు సహకరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు స్పందించి అమాయక పేద ప్రజలు ఆంధ్రా వడ్డీల దందా ఉచ్చుల్లో చిక్కుకోకుండా కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

అధిక వడ్డీ తీసుకుంటే చర్యలు



ఏజెన్సీ ప్రాంతమైన చర్ల ఏరియాలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ వడ్డీ వ్యాపారాలు నిర్వహిస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం. ప్రజలు అలాంటివారిపై అప్రమత్తంగా ఉండాలి. - సీఐ రాజగోపాల్

తనిఖీలు పక్కాగా చేపట్టాలి



బూర్గంపాడు: చెక్‌పోస్టును పరిశీలిస్తున్న సీఐ



అన్నపురెడ్డిపల్లి: ఆర్టీసీ బస్సులో పోలీసుల తనిఖీ

బూర్గంపాడు: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బోర్డర్ చెక్‌పోస్టుల వద్ద వాహనాలను పక్కాగా తనిఖీ చేయాలని పాల్వంచ సీఐ వినయ్‌కుమార్ అన్నారు. బూర్గంపాడుకు సమీపంలోని సమ్మక్క సారలమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన బోర్డర్ చెక్‌పోస్ట్‌ను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనదారులు తనిఖీలకు సహకరించాలని కోరారు. ఎస్సై రాజ్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి: ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజలు నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఎస్సై షాహీన కోరారు. మండల పరిధిలోని బూర్గుడెం గ్రామం సమీపంలోని జాతీయ రహదారిపై పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

శాంతియుత ఎన్నికలకు సహకరించండి..

మణుగూరు టౌన్: సార్వత్రిక ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరిగే విధంగా అన్ని రాజకీయ పార్టీలు సహకారం అందించాలని, ఎన్నికలు సజావుగా సాగాలన్నా విజయవంతం చేయాలన్నా అన్ని రాజకీయ పార్టీల భాగస్వామ్యం అవసరమని సీఐ రమాకాంత్, తహసీల్దార్ రాఘవరెడ్డి అన్నారు. శుక్రవారం సీ-టైప్‌లోని ఇల్లెందు క్లబ్‌లో రాజకీయ పార్టీలతో సార్వత్రిక ఎన్నికల అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీ-విజిల్ వినియోగంతో పాటు 'సువిధ' పై అవగాహన కల్పించారు. పలు పార్టీల నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.



మణుగూరు టౌన్: సమావేశంలో మాట్లాడుతున్న సీఐ రమాకాంత్

బీజేపీ నాయకుల ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

చర్ల రూరల్: చర్ల మండలం ఏజెన్సీ గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకురాలు కుంజా సత్యవతి శుక్రవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీని ఆదరించి, గెలిపించాలని కోరారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ బి.క్రాంతి కుమార్, మండల అధ్యక్షులు కన్నయ్య, సంతపురి సురేష్, శేషగిరిరావు, శేఖర్ పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలపై కాంగ్రెస్ నాయకులు..

అశ్వారావుపేటరూరల్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేయనున్న ఆరు గ్యారెంటీ పథకాలపై శుక్రవారం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. మండలంలోని రేగడ, జెట్టివారిగుంపు గ్రామాల్లో ఆ పార్టీ మైనార్టీ మండలాధ్యక్షుడు ఎస్‌కె.బాబా ఆధ్వర్యంలో గడపగడపకు వెళ్లి పథకాలపై గొత్తికోయలకు వివరించారు. సభ్యులు ఎస్‌కె.ఖలీల్, పాషా, అర్షద్, అఫ్రోజ్ పాల్గొన్నారు.

దళితులు రాజ్యాధికారం సాధించాలి

భద్రాచలంటౌన్: దళితులు వర్గీకరణ వైపు కాకుండా రాజ్యాధికారం సాధించే దిశగా ముందుకు సాగాలని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు ఎర్రమళ్ల రాములు అన్నారు. భద్రాచలం పట్టణంలోని గిరిజన అభ్యుదయ భవన్‌లో శుక్రవారం జరిగిన మలమహానాడు జిల్లా సదస్సులో ఆయన మాట్లాడుతూ... రాజకీయ నాయకులు దళిత బహుజన ఓట్లకు వారి మధ్య అగాధాలను సృష్టించి రాజకీయ పబ్బంగడుపుకునేందుకు చూస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర అధికార ప్రతినిధి దమాల సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు అల్లాడి పాల్ రాజ్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు రామకోటి వెంకటేష్, చింతిర్యాల రవి, నరేష్, అల్లాడి ధీరజ్, వీరబాబు, శివ, మంజుల పాల్గొన్నారు.



అభివాదం చేస్తున్న మలమహానాడు నాయకులు

వైద్యశిబిరాలు



అశ్వారావుపేటరూరల్: వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది



అన్నపురెడ్డిపల్లి: అబ్బురగూడెంలో..

అన్నపురెడ్డిపల్లి: మండల పరిధిలోని అబ్బుగూడెంలో ఎర్రగుంట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. శుక్రవారం మండల వైద్యాధికారిణి డా.ప్రియాంక గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ కృష్ణయ్య, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్: మండలంలోని వినాయకపురం పీహెచ్‌సీ పరిధిలోగల దిబ్బగూడెం గిరిజన గ్రామంలో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి అజ్మీర వెంకటేశ్వరరావు, హెచ్ఈఓ రాజు, శ్రీనివాస్, సత్యనారాయణ, ఏఎన్ఎం చెల్లమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అధ్యాపకుడికి డాక్టరేట్



అధ్యాపకుడిని సన్మానిస్తున్న సిబ్బంది

మణుగూరు రూరల్: మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పని చేస్తున్న తెలుగు అధ్యాపకుడు పొక్కి భాస్కర్ రావు రాజస్థాన్ సన్‌రైజ్ యూనివర్సిటీ వారిచే డాక్టరేట్ పొందారు. శ్రీభూతం ముత్యాలు నవలా అనుశీలనం అనే అంశంపై ప్రొఫెసర్ యోహాను బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన పరిశోధనకు గాను డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా భాస్కర్ రావును కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శ్రీనివాస్, అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'పథకాల పేరుతో దగా'



మాట్లాడుతున్న శ్రీనివాస్

భద్రాచలం: ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ప్రజలను బీఆర్ఎస్ పార్టీ, నాయకులు నిలువునా దగా చేస్తున్నారని టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్ ఆరోపించారు. శుక్రవారం ఎమ్మెల్యే పొదెం వీరయ్య స్వగృహంలో జరిగిన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సరెళ్ల నరేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దళిత బంధు, గృహలక్ష్మీ పథకాల లబ్దిదారుల లిస్టును ఆ పార్టీ నాయకులు వారి సంతకాలతో విడుదల చేయటం హాస్యాస్పదంగా ఉందన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకులకే పథకాలు అని తాతా మధు పేర్కొన్న వీడియో ఇప్పటిది కాదు అని పేర్కొనటం హాస్యాస్పదంగా ఉందన్నారు. పార్టీ నాయకుడి హోదాలో అలాంటి వ్యాఖ్యలు సరికాదన్నారు. ఈ సమావేశంలో నాయకులు భోగాల శ్రీనివాసరెడ్డి, బంధం శ్రీనివాస్ గౌడ్, సరెళ్ల వెంకటేష్, రసమల రాము, తరుణ్ మిత్ర, రామ్మోహన్ రెడ్డి, వసంతాల రాజేశ్వరి, పందాల సరిత, తుమ్మల రాణి, కుమారి, వసీమ, హసీనా, గౌరీ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు రాజీనామా

అశ్వాపురం: మండల పరిధిలోని కళ్యాణపురం బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వెన్నా సంగీతరావు శుక్రవారం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ మండల నాయకత్వం తీరుతో దళితులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, దళితులపట్ల చిన్నచూపు చూస్తుండటంతో తాను పార్టీని వీడుతున్నట్లు సంగీతరావు తెలిపారు. భవిష్యత్‌లో ఏ ఒక్క దళితుడికి అన్యాయం జరగకుండా మండల నాయకులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రేగాను కోరారు.

కాంగ్రెస్‌లో చేరిక

చర్ల: కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ సెల్ మండలాధ్యక్షులు కారంపూడి సాల్మన్‌రాజు మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం చర్లలో టీపీసీసీ సభ్యులు నల్లపు దుర్గాప్రసాదరావు వద్ద పార్టీ కండువా కప్పుకుని పార్టీలోకి చేరారు.

బీఆర్ఎస్ గెలుపు ఎవరూ ఆపలేరు..

- ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



బూర్గంపాడు: పార్టీలో చేరిన వారితో రేగా

బూర్గంపాడు: అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌కు శ్రీరామరక్ష అని, రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఎవ్వరూ ఆపలేరని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. మోరంపల్లిబంజరకు చెందిన 50 కుటుంబాలు, సారపాకకు చెందిన 70 కుటుంబాలు శుక్రవారం ప్రభుత్వ విప్ రేగా కాంతారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరాయి. పార్టీ కండువాలు కప్పి వారిని బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అన్ని వర్గాల సంక్షేమానికి, అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, జలగం జగదీష్, మేడం లక్ష్మీనారాయణరెడ్డి, కామిరెడ్డి రామకొండారెడ్డి, కైపు ఖగేందర్‌రెడ్డి, రామకొండారెడ్డి, పేరం రామిరెడ్డి, యక్కంటి శ్రీనివాసరెడ్డి, మూల బాలిరెడ్డి, గడ్డం సతీష్, గాదె నర్సిరెడ్డి, నాగిరెడ్డి, రమేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కరకగూడెం: మండలంలోని సమత్‌భట్టుపల్లి పంచాయతీ కుర్నవల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన సమావేశంలోయ విప్‌రేగాకాంతారావు మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రచారం నిర్వహించాలన్నారు. నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని అన్నారు.

మణుగూరు రూరల్ : మండలంలోని పలు ప్రాంతాలకు చెందిన యువకులు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు సమక్షంలో బీఆర్ఎస్‌వీ నియోజకవర్గ అధ్యక్షులు రాహుల్ గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరిని ఆయన కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

భవిష్యత్‌ను తీర్చిదిద్దుకోవాలి



డీఐఈఓ సులోచనరాణితో అధ్యాపక బృందం

దుమ్ముగూడెం: కళాశాలలో ఉన్న సౌకర్యాలను విద్యార్థులు ఉపయోగించుకుని తమ భవిష్యత్‌ను తీర్చిదిద్దుకోవాలని భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా ఇంటర్ విద్యాధికారిణి సులోచనరాణి అన్నారు. దుమ్ముగూడెం గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు ఆడి పాడి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎల్ వెంకటేశ్వర్లు, బూసిరెడ్డి శంకర్‌రెడ్డి, మందపాటి సుధాకర్‌రెడ్డి, యలమంచి శ్రీనివాసరావు, కొత్తూరి సీతారామరావు, అధ్యాపకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'పథకాలను అమ్ముకుంటున్న బీఆర్ఎస్'



దెబ్బతిన్న మిర్చి పంటను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

చర్ల: పేదల హక్కులను కాలరాసి సంక్షేమ పథకాలను అమ్ముకుంటున్న బీఆర్ఎస్‌ను ఓడించాలని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతునేని సుదర్శన్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని లక్ష్మీకాలనీలో జరిగిన పార్టీ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందన్నారు. రామాలయ అభివృద్ధికి రూ.100 కోట్లు,, గోదావరి వరద ముంపు గ్రామాల పునరావాసానికి, ఇండ్ల నిర్మాణానికి రూ.1,000 కోట్లు నిధులు ఇస్తామని స్వయంగా ముఖ్యమంత్రి కేసీఆరే ప్రకటించినప్పటికీ నేటికి ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని ఆయన విమర్శించారు. జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ.. నియోజకవర్గంలో సీపీఎం నుంచి గెలుపొందిన ఎమ్మెల్యేలు ఉన్నప్పుడు మాత్రమే అభివృద్ధి చెందిందని ఆ తరువాత అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. అనంతరం మండలంలోని కేశవాపురంలో రైతులు సాగు చేసిన మిర్చి పంటలను రైతు సంఘం నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. జెమినీ వైరస్ మూలంగా పంటలు దెబ్బతిన్న మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు,, కో కన్వీనర్ కారం పుల్లయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బ్రహ్మాచారి, ఎలమంచి రవికుమార్, కె.బ్రహ్మాచారి, రేపాకుల శ్రీనివాస్, మండల కార్యదర్శి కారం నరేష్, కృష్ణ, మచ్చా రామారావు, పామారు బాలాజీ, కొమరం కాంతారావు, హరినాగవర్మ సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

కుట్టుమిషన్లు పంపిణీ



కుట్టుమిషన్లతో మహిళలు

అశ్వారావుపేటరూరల్: ఏపీలోని ఏలూరు జిల్లా కొయ్యలగూడేనికి చెందిన ఎల్ఎస్ఎం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని నారాయణపురం , బొర్యాలగుట్ట గ్రామాలకు చెందిన 30 మంది మహిళలకు శుక్రవారం ఉచితంగా కుట్టు మిషన్లు అందించారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ బ్రదర్ దేవా సహాయం చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు స్వయం ఉపాధి పొందాలనే సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా శిక్షణ అందించి కుట్టు మిషన్లు అందించామన్నారు. సర్పంచ్ మొడియం నాగమణి, సంస్థ సభ్యులు జక్కుల రాంబాబు, తోట రవి, తాటి సురేష్, శింగలదేవి చిన్న సత్యనారాయణ, వనం బాబురావు పాల్గొన్నారు.

వాలీబాల్ కిట్లు..



వాలీబాల్ కిట్లు అందిస్తున్న ఎస్సై రాజ్‌కుమార్

బూర్గంపాడు: మండల పరిధిలోని వలస ఆదివాసీ గ్రామమైన బట్టిగూడెం గొత్తికోయ యువతకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఎస్సై రాజ్‌కుమార్ వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత మంచి మార్గంలో నడుచుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలను అలవరుచుకుని ముందుకు సాగాలన్నారు.

విద్యాసంస్థల్లో బతుకమ్మ సంబురాలు

పలు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో శుక్రవారం ముందస్తు బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. విద్యార్థులకు బతుకమ్మ పండుగ ఔన్నత్యాన్ని వివరించారు. - సాక్షి నెట్‌వర్క్



బూర్గంపాడు: సారపాక బ్రిలియంట్ స్కూల్‌లో బతుకమ్మ సంబురాలు



మణుగూరు టౌన్: బ్రైట్ మైండ్స్ ప్లే స్కూల్‌లో..



ములకలపల్లి:శిశుమందిర్ ఆవాస విద్యాలయంలో..